వీఆర్‌ఏ కుటుంబాన్ని ఆదుకోవాలి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

విధులు నిర్వహిస్తూ మృతిచెందిన బంటు చిన్న కృష్ణయ్య వీఆర్‌ఏ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వీఆర్‌ఏల జేఏసీ చైర్మన్ కుర్వ రామ చంద్ర య్య డిమాండ్ చేశారు. బుధవారం గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామ వీఆర్‌ఏ బంటు చిన్న కృష్ణయ్య భౌతిక కాయన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూ మంగళవారం మధ్యాహ్నం సమయంలో మృతిచెందినట్లు తెలిపారు. ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఇస్తున్న గౌరవ వేతనం సరిపోవడం లేదని కుటుంబలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మృతిచెందిన కృష్ణయ్య కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఎలాంటి షరతులు లేకుండా ఒకరికీ ఉద్యోగం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాద సంఘటన స్థలం పరిశీలన



మహబూబ్ నగర్: రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని ఎస్పీ కే నరసింహ సందర్శించారు. బుధవారం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి కోడూరు గ్రామ శివారులో జరిగిన బస్సు, ఆటో ఆక్సిడెంట్, పాలకొండ బైపాస్ రోడ్డు కూడలి వద్ద మహిళ ఆక్సిడెంట్ జరిగిన రోడ్డు ప్రమాదాల సంఘటన స్థలా న్ని ఎస్పీ సందర్శించి, ప్రమాదం జరగడానికి ప్రధాన కారణాలను సంబంధిత అధికారులను వివరించారు. డీఎస్పీ మహేష్, సీఐ రాజేశ్వర్‌గౌడ్, ట్రాఫిక్ సీఐ అశోక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు 'సమ్మె సైరన్'

- పీఆర్‌సీ ఇచ్చారు.. హక్కులు మరిచారు..
- ఏప్రిల్12తో ఒప్పందం ముగిసినా.. నెరవేరని హామీ
- 28 నుంచి పంచాయతీ కార్యదర్శుల సమ్మె

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు దాకా పనిచేయాలి. జనాభా లెక్కలు మొదలుకొని గ్రామానికి దాహర్తి తీర్చడం పరిశుభ్రత వంటి పనులు చేయించాలి. ఇలా ఏ సమస్య వచ్చినా.. పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాలి. గతంలో వీఆర్‌వోలు చేసే పనులు సైతం వీరి చేతనే చేయిస్తున్నారు. ఇన్ని పనులు చేసినా.. వీరికి ఉద్యోగ భద్రత లేకుండా పోయింది. నాలుగేళ్ల క్రితం సెంట్రల్ యూనివర్సిటీ వారు నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులై 2019లో ఏప్రిల్12 ఉద్యోగంలో చేరారు. మొదట ఏడాదిపాటు ఒప్పందం మీద చేర్చుకున్నారు. ఇప్పటికీ నాలుగేళ్లయినా.. క్రమబద్ధీకరణ చేయకపోవడంతో ఈనెల 28 నుంచి సమ్మెలోకి వెళ్తున్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.. గ్రామపంచాయతీ కార్యదర్శులుగా 2019 ఏప్రిల్ 12న ఉద్యోగంలో చేరారు. సెంట్రల్ యూనివర్సిటీ వారు మైనస్ మార్కుల ప్రాతిపదికన నిర్వహించిన పరీక్షల్లో విజయం సాధించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగం పొందారు. ఉద్యోగంలో చేరినప్పుడే ఒక ఏడాదిపాటు ప్రొఫెషనల్ పీరియడ్‌గా చేయాలని చెప్పారు. ఈ సంవత్సర కాలంలో ఎటువంటి నిబంధనలకు వ్యతిరేకంగా ఉండరాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేయొద్దని ఒప్పందంలో పొందుపరిచారు. 11వ పీఆర్‌సీలో వేతనం రూ.15 వేల నుంచి రూ. 28760లు పెంచుతూ.. ప్రొఫెషనల్ పీరియడ్‌ను మరో మూడేళ్లపాటు పొడిగించారు. మొత్తం నాలుగేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ వీరిని రెగ్యూలరైజ్ చేయకుండా నాన్చుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1692మంది వివిధ కేటగిరిల కింద పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 441మంది పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో 9వేల పైచిలుకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నట్లు సమాచారం. సెలవుల్లేవ్ హక్కులు లేకుండా ఇంకెన్నాళ్లు విధులు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంది. కరోనా సమయంలో వీరు చేసిన సేవలు ఎనలేనివీ. గ్రామంలో తాగునీరు, పరిశుభ్రత, హరితహారం, ఉపాధి వంటి పనులు వీరే చేయాల్సి ఉంది. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వీరు వారదుల్లాగా పనిచేస్తారు.

ఉమ్మడి జిల్లాలో 19 గ్రామపంచాయతీలకు ఉత్తమ అవార్డులు వచ్చాయి.



మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని కొనగట్టుపల్లి గ్రామపంచాయితీకి జాతీయ ఉత్తమ అవార్డు వచ్చింది. ఈ అవార్డు కేవలం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితనానికి నిదర్శనంగా వచ్చిందని చెప్పవచ్చు. ఇంత కీలకంగా పనిచేస్తున్న వీరికి క్రమబద్ధీకరణ చేయమంటే నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి రాని అవార్డులు తెలంగాణకే వస్తున్నాయని చెబుతున్న నాయకులు ఇందులో కీలకంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యరదర్శులకు క్రమబద్ధీకరణ ఎందుకు చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

రెండు నెలలుగా వేతనాలు లేవు



రెండు నెలలుగా వేతనాలు లేకుండా విధులు నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా గ్రామ ఊడిగం నిర్వహి స్తున్న తమపై పాలకుల వివక్ష సరికాదు. వేతనాలు లేకుండా విధులు ఏలా నిర్వహించాలి. వేతనాల విడుదలతోపాటు క్రమబద్ధీకరణ చేయాలి.

-పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు, శివప్రసాద్, మహబూబ్‌నగర్



కార్యదర్శులే కీలకం



గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలను అమలు చేసి ఫలితాలు సాధించడంలో పంచాయతీ కార్యదర్శులే కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం నాలుగేళ్లపాటు చెప్పిన ప్రతి మాటను జవదాటకుండా అమలు చేశాం. విధులు నిర్వహిస్తూ హక్కులు లేకన్నా.. ఓర్చుకొని పనిచేశాం. రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. లేనిచో సమ్మెలోకి వెళ్లడం ఖాయం.

- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కమిటీ మెంబరు, కె నర్మద

క్రమబద్ధీకణ చేసేవరకు పోరాటం



ప్రొఫెషన్ పిరియడ్ ముగిసింది. ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైంది. ఒక వైపు ఉద్యోగాల ప్రకట చేస్తూ.. మరోవైపు ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం లేదు. క్రమబద్ధీకరణ చేయడం లేదు. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది సమ్మెలోకి వెళ్లక ముందే క్రమబద్ధీకరణ చేయాలి. లేనిచో ఆందోళన తప్పదు.

- పంచాయతీ కార్యదర్శి, పాండు

ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూర్ చేయడంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఏది చేసినా పంచాయతీ కార్యదర్శులకు న్యాయం జరుగుతుంది. త్వరలో ఉత్తర్వులు వస్తాయని ఆశిస్తున్నాం.

- వెంకటేశ్వర్లు, డీపీవో, మహబూబ్‌నగర్ జిల్లా

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్



నవతెలంగాణ- రాజాపూర్

వీవోఏల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మెకు మద్దతు ప్రక టించి వారు మాట్లాడారు. గత 3రోజులు నుంచి వీవోఏలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెచేస్తుంటే ప్రభు త్వం ఎందుకు స్పందించడం లేదని అయన ప్రశ్నించ్చారు. వీవోఎలా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పనిభారాన్ని తగ్గించాలని, సెర్ప్ నుంచి ఐడెంటికార్డులు ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాల న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయ బద్ధమైన సమస్యలను పరిష్కరించాలని, లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్, రాష్ట్ర కో-శాధికారి వసియా బేగం, కృష్ణయ్య, రమేష్ రాథోడ్ పాల్గొన్నారు.

సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా చరవాణి ఆచూకీ లభ్యం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తప్పిపోయిన సెల్ ఫోను ఫిర్యాదుదారుడు దరఖాస్తు చేసుకున్న కొన్ని గంటలలోనే సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా చరవాణి ఆచూకీ తెలుసుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కే నరసింహ తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో చరవాణి పోగొట్టుకున్న ప్రేమ్‌కుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 5న ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి తన రూ. 45వేల వన్‌ప్లస్ మొబైల్‌ని పోగొట్టుకున్నట్లు వారు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ గురించి పత్రిక ప్రకటన చూసి, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తుచేసి, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లోని ఐటీసెల్ ఇన్‌చార్జి రాఘవేందర్ కలిసి జరిగినది చెప్పగా, పోర్టల్‌లో వివరాలు పొందు పరచడం చేశారు. సెల్‌ఫోన్ పోర్టల్‌లో లొకేషన్ గుర్తించి స్వాధీనం చేసుకుని అతడికి అప్పజెప్పామని తెలిపారు. ప్రజలు చరవాణి పోయేది పూర్తి వివరాలు పొందు పర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్‌ఫోన్‌ను పట్టుకోవడం జరుగుతుందని, ప్రజలు ఈ పద్ధతిని సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు. డీసీఆర్‌బీ డీఎస్పీ జి.వి.రమణ రెడ్డి, ఐటీసెల్ ఇన్‌చార్జి సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వో డ్యూటీ తమకు ఇవ్వొద్దు



నవతెలంగాణ -మహమ్మదాబాద్

గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు ఈనెల 11వ తేదీతో వారి ప్రొహిబిషన్ పిరియడడ్ పూర్తికావడంతో వారి రెగ్యూలరైజేషన్‌కోసం ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈనెల 28 గడువు విధించారు. రెగ్యూలరైజేషన్ చేయకపోతే సమ్మెకు వెళ్తామని బీఎల్‌వో డ్యూటీలు తమకు ఇవ్వొద్దని గ్రామ పంచాయతీ కార్యదర్శులు బుధవారం తాసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు రాఘ వేందర్‌రెడ్డి, హాజీ, రవి, శ్రీకాంత్, ఆంజనేయులు, సుభద్ర, మంజుల, అను రాధ, ప్రవళిక, మంగమ్మ, ఉమా, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ : మండలంలోని గుండ్లపొట్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కటికే సుధాకర్(58) అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్‌ఎస్ యు వనేత దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడ్ అభిమాన్యురెడ్డికి తెలిపిన వెంటనే వారి మృతిపట్ల సంతా పం ప్రకటించి అంత్యక్రియల కోసం బాధికుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహా యా న్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దారా రమేష్, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మడేమోని శ్రీను, వార్డ్‌మెంబెర్ యాదయ్య రాసిద్, కిషన్, ఖాసీం, విగ్నేష్, రవి, శివ కూమార్, సత్యం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటుచేయాలని ధాన్యం క్వింటాల్‌కు రూ. 3500 మద్దతు ధర ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్‌డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ మండలం మాచన్పల్లిల్లో రైతుల ధాన్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారీలు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం తక్షణమే కేంద్రాలను ఏర్పాటుచే యాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతోనే తమ ధాన్యాన్ని ప్రైవేట్ మిల్లులకు అమ్ముతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలన్నారు. లేనియెడల రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి హన్మంతు, జోగు నరసింహులు, మొగులయ్య, లక్ష్మీదేవి, నరేష్, నర్సింహులు, రైతులు పాల్గొన్నారు.

వీవోఏల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ఐకేపీ, వీవోఏ చేస్తున్న ఉద్యోగులకు సమ్మెకు సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వీవోఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తిం చాలని, ఆరోగ్య భీమా రూ. 10 లక్షలు చేయాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో 17నుంచి చేపట్టిన సమ్మె జయ ప్రదంగా కొనసాగుతుందన్నారు. జిల్లాలోని వీవోఏలంతా ఐక్యంగా సమ్మెలో పాల్గొనాలని, సమ్మెకు ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు ఐకేపీవీవోఏలకు సంపూర్ణమద్దతు ఇవ్వాలని కోరారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



జడ్చర్ల టౌన్: సీనియర్ న్యాయవాది వి రవికాంత్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం జడ్చర్ల న్యాయస్థానంలో కోర్టు విధులు బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. విశ్వేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ కోర్ట్ ఆవరణలో మంగళవారం రవికాంత్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధుల బహిష్కరణ అనంతరం కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీరడి శివకుమార్, కార్యదర్శి సల్ల రాములు, సీనియర్ న్యాయ వా దులు దనాల తిరుపతి, వి. మహేశ్వర్‌రెడ్డి, ఎం ఏ మాలిక్ షాకీర్, ఖాజా ఇఫ్తేకారుద్దీన్, న్యాయవాదులు జి. రమేష్, ఎస్ అశోక్ కుమార్, బి. పురు షోత్తం రావ్, చైతన్య శర్మ, తిరుపతి, క్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

మే 6న ఐటీ టవర్ ప్రారంభం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఐటీ టవర్‌ను మే 6న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌చే ప్రారంభిస్తున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం హైదరాబాదులోని తన క్యాంపు కార్యాలయంలో టీఎస్ ఐఐసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బెంగళూరు హైవే నుంచి ఐటీటవర్‌కు వదంద అడుగుల దూరంలో నూతన కనెక్టింగ్ రోడ్డుకు అనుసంధానంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా పెద్ద ముఖ ద్వారం నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఐటీ టవర్ నుంచి మహబూబ్‌నగర్ పట్టణానికి కలుపుతూ రోడ్లను వేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. జాతీయ రహదారికి ఐటీటవర్‌కి వెళ్లే దారిని ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా పెద్ద ముఖ ద్వారం కనెక్టింగ్ రోడ్డు అనుసంధానంగా నిర్మించాలని ఈ సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఐఐసీ జోనల్ మేనేజర్ డి. రవి, డిప్యూటీ జోనల్ మేనేజర్ శ్యాంసుందర్‌రెడ్డి, ప్రముఖ కన్సల్టెంట్ రాజ్‌కుమార్, నిర్మాణ సంస్థ గుత్తేదారులు నరసింహ, రాజశేఖర్‌రెడ్డి, అమర రాజా సంస్థ ప్రతినిధులు మసూద్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

వేసవిలో ఎండల తీవ్రతను తట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ రాగి అంబలి తాగడం ద్వారా ఉపశమనం పొందే అవకాశం ఉందని సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం న్యూటౌన్‌లోని సుశ్రుత ప్రజావైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రామ్మోహన్ చేతుల మీదుగా అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వేసవికాలంలో ఉచిత అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, వేసవికాలంలో రాగి అంబలి తాగడంతో ప్రజలకు ఎండ నుంచి కొంత ఉపశమనం కలుగుతుందని చెప్పారు. ఎండలు తీవ్రత ఎక్కువగా



ఉన్నందువల్ల అవసరం ఉంటే తప్ప వేసవికాలంలో బయట తిరగవద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిభ, డాక్టర్ సునీత, డాక్టర్ అపర్ణ, డాక్టర్ పద్మ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనినీ వెంటనే మూసివేయాలి



మహమ్మదాబాద్ : మండల పరిధిలో దేశయిపల్లిగేట్‌లో నిర్మిస్తున్న రొనొఫార్మా కంపెనీ మూ సివేయాలని దేశయిపల్లి గ్రామస్తులు బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాల యం వద్ద ధర్నా చేశారు. అనంతరం తాసిల్దార్ ఆంజనేయులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రఘు యాదవ్ మాట్లాడుతూ.. రొ నొ ఫార్మా కంపెనీపనుల నిర్మాణం నిలిపివేయాలని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు అధికారులు ఫార్మా కంపెనీ పను లు నిలిపివేయాలని ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. కంపెనీ ద్వారా దుర్వాసన, చుట్టూ ఉన్న పంట పండక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కంపెనీని పనులు నిర్మాణం నిలిపివేయకపోతే పెద్దమొ త్తంలో ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, పాష, నర్సింహులు, శ్రీను, మల్లయ్య, శ్రీను, కేశవులు, మల్లేష్, రాజు, రాములు, కృష్ణయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గొల్లపల్లి గ్రామానికి రూ. కోటిన్నరతో అభివృద్ధి

- గొల్లపల్లి సర్పంచ్, రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మాది వ్యవసాయ కుటుంబం తను కలలో కూడా అనుకోలేదు సర్పంచుగా గెలుస్తానని మాది వ్యవసాయ కుటుంబం నిత్యం పొలం పనులు తప్ప ఇతర ఏ ధ్యాసే ఉండేది కాదు. తనకు చిన్నప్పటి నుంచి స్నేహం చేయడం అంటే మహా ఇష్టం. ఎల్లప్పుడూ.. యువతతోనే కాలం గడుపుతాను. పంచాయితీని జనరల్ కేటగిరి కింద కేటాయించారు. దీంతో తమ యువత అంతా నన్ను సర్పంచుగా నిలబడాలని ఒత్తడి చేశారు. అనుకోకుండానే నామినేషన్ వేశాను యువత సహ కారంతోనే 200 ఓట్ల మేజార్టీతో గెలిచానని జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి నవతెలంగాణతో అన్నారు. ఆయన మాటల్లోనే... మాది సామాన్య మధ్యతరగతి కుటుంబం మానాన్న నర్సింహారెడ్డి, అమ్మ లక్ష్మమ్మ, తమ కు 15ఎకరాల భూమి ఉంది. తాము నల్గురం అన్నదమ్ములం. తాను పదోతరగతి వరకరు గొల్లపల్లిలోనే చదుకున్నాను. ఇంటర్ జడ్చర్ల, డిగ్రీ మహబూబ్‌నగర్‌లో చదువుకున్నాను. తమది వ్యవసాయ కుటుంబం కావడంచేత తాను ఉద్యోగం వైపు వెళ్లలేదు. విద్యార్థి దశలోనూ.. చదువు తప్ప ఇతర ధ్యాసలేదు. ఎన్నిక సమ యంలో యువత సహకారం తాను ఎన్నటికీ మరువలేను. గతంలో తమ కుటుం బం కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నప్పేటికీ తాను స్వంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి గెలిచాను. కాంగ్రెస్ నాయకులు మల్లు రవితో తమకు అనుబంధం ఉంది. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. ప్రభుత్వ నిధులచే రూ. కోటిన్నరతో అభివృద్ధి చేశాను. స్మశాన వాటిక, డంపింగ్‌యార్డులు, సీసీ రోడ్లు, పల్లె పకృతివనాలు, వీదిలైట్లు, మరుగు కాల్వలు ఇలా వివిధ అభివృద్ధి పను లు చేయించాను. తమది కాంగ్రెస్ కుటుంబం అయినప్పటికీ అభివృద్ధికోసం బీఆ ర్‌ఎస్‌లో చేరాను. ప్రజలు సహకరిస్తే మున్ముందు మరింత అభివృద్ధి చేసి చూయి స్తాను.

దళారుల చేతిలో ధరలు

- పత్తి , మిర్చి, ధరలు తగ్గుముఖం
- మార్కెట్‌లో మొక్కజొన్న రూ. 2200 నుంచి1800లకు తగ్గుదల
- వ్యాపారులు సిండికేట్‌గా మారిన వైనం
- కానరాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతి నిధి

పంట ఏదైనా రైతుల చెంతకకు రాగానే ధరలు పతనం కావడం మామూలుగా మారింది. మొన్నటి వరకు పత్తి, మిర్చిలోసిండికేట్‌గా మారిన వ్యాపారులు ఇప్పుడు మొక్కల కొనుగోలులో రైతులను నిండా ముంచుతున్నారు. వారం రోజుల క్రితం మొక్క క్వింటాలుకు 2200లు ఉండగా ఇప్పుడు రూ. 18 వందలకు చేరింది. కొనుగోలు దారులు సిండకేట్‌గా మారి ధరలు పెరగకుండా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఖరీఫ్‌లో మిర్చి, పత్తి, పరిస్థితి. రైతులను నిండా ముంచుతున్న మొక్కజొన్నను కొనుగోలు చేసే వ్యాపారులను కట్టడి చేయాలని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం మొక్క జొన్న కొనుగోళ్ల దృష్టి పెట్టకపోవడం వల్ల మార్కెట్‌లో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారు. ధరలు పెరగకండా వ్యాపారస్తులు సిండి కేట్‌గా మారి కొనుగోళ్లను నిలిపేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మొక్కను కొనుగోలు చేయడం లేదనే ప్రచారం చేస్తున్నారు. దీంతో చేసేది లేక రైతులు తక్కువ ధరకే అమ్ము కుంటున్నారు. కోళ్ల పారాల యజమానులు గతేడాది మొక్క జొన్న క్వింటాలుకు రూ. 2500లకు కొనుగోలు చేశారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ. 1960 ఖరారు చేసి నా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. దీంతో వ్యా పారులకు కేవలం 1800లకే అమ్ముకుంటున్నారు. మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయకపోవడంతో దళారీ వ్యాపారుల చేతిలో రైతులు నష్టపోతున్నారు. రోజు రోజుకు మొక్క జొన్న ధర పతనం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2.50 లక్షల ఎకరాలకు పైగానే మొక్క సాగు చేశారు. గతేడాది రబీ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం మా ట తప్పడంతో ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న సాగుపై దృష్టి సారించారు. తాడూరు మండల పరిధిలోనే సుమారు 18000 వేల ఎకరాలలో మొక్క జొన్నసాగు చేశారు. తెల్కపల్లి మండలం తాళ్లపల్లిలోనే 150 ఎకరాల మొక్కజొన్న సాగు చేశారు. ఖరీఫ్‌లో పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో ఈసారి పంటను అధికంగా సాగు చేశారు.

కౌలు రైతుల పరిస్థితి దయనీయం

మొక్కజొన్న సాగులో కౌలు రైతులే కీలకంగా ఉన్నారు. ఒకో ఎకరాకు రూ.పది వేలు చెల్లించి లీజుకు తీసుకున్నారు. ఎకరా పెట్టుబడి 25 వేలకు మించింది. లీజుతో కలుపుకొని మొత్తం రూ. 35వేలు అయ్యింది. ఇక పాతిక రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మొక్క జొన్న దిగుబడి 25 శాతం తగ్గింది. దీంతో వేసిన పంట దిగుబడి ధర పతనం కావడంతో కౌలు రైతులు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వ ఆధీనంలో మొక్క జొన్నను కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే పంట కల్లంలోకి వస్తున్నా.. నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదని రైతులు, రైతు సంఘం నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నారు.

పెట్టుబడి అయినా.. రావడం లేదు

కౌలుకు తీసుకుని నాలుగు ఎకరాలు సాగు చేశాను. కౌలుతో కలుపుకొని తనకు పెట్టుబడి లక్షా 60వేలు దాటింది. గతేడాది రూ.2500లు అమ్మగా ఈసారి 18వందలకు పడిపోయింది. పెట్టుబడి అయినా వచ్చే పరిస్థితులు లేవు.

- తాళ్లపల్లి, బాలస్వామి, తెలకపల్లి మండలం, నాగర్‌కర్నూల్

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

పత్తి వేసి ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులు రబీలో మొక్క జొన్న సాగు చేశారు. ఈసారి ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువగా ఉంది. గతేడాది రూ. 2500లు ఉన్నది. ఈసారి రూ.1800లకు పడిపోయింది.

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి, శ్రీనివాసలు, నాగర్‌కర్నూల్

రైతు సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే బీరం



వీపనగండ్ల : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బొల్లారం ,సంగినేనిపల్లి, తూముకుంట గ్రామాలలో తుంకుంట సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను బీరం హర్షవర్ధన్‌రెడ్డి తో పాటు తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ కమలేశ్వరరావు మండల రైతు బంధు అధ్యక్షుడు ఎతం కృష్ణయ్యయాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారులను ఆశ్రయించకుండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. వీపనగండ్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో వైస్ చైర్మన్ సరిత, సర్పంచ్ పద్మ , ఎంపీటీసీ కవిత, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , సూర్యనారాయణ, వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి , నారాయణ ,బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, నాయకులు జే నారాయణ , బాలచందర్, మౌలాలీ, సుదర్శన్‌రెడ్డి, వేణుమాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.

కమీషన్‌తో కొనుగోలు కేంద్రాలు అభివృద్ధి : కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసే ప్రభుత్వం ఇచ్చే కమిషన్ ద్వారా అభివృద్ధి సాధించవచ్చుని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ, ఐకేపీ సంస్థలకు 2021 22 కు గాను పీఏసీఎస్ రూ.5. 17 కోట్లు, ఐకేపీ రూ.2.23 కోట్ల చెక్కులను ఐడీఓసీలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరించి రైతులకు అండగా నిలవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ..
సమీకృత మార్కెట్ యార్డు : కలెక్టర్



వనపర్తి: సమీకృత మార్కెట్ యార్డ్ త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత మార్కెట్ యార్డ్ పై ఐడీ ఓ సీ లో మార్కెటింగ్ శాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి టౌన్ కింద "ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వనపర్తి టౌన్ నిర్మాణ పనులకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ అంచనా వ్యయం రూ.19.50 కోట్లు , మొత్తం భూమి విస్తీర్ణం 2.00 ఎకరలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు."ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో భాగంగా మొత్తం కమర్షియల్ (81) షాపులు, ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో (32) మరియు ఫస్ట్ ఫ్లోర్ లో (49) షాపులు గలవు, (120) వెజిటబుల్ స్టాల్స్, (13) నాన్ వెజ్ స్టాల్స్, (1) కేఫేటరియా, చిన్న పిల్లల ఆట స్థలం, (10) టాయ్ లెట్లు, ఏర్ వెంటిలేషన్ సిస్టం, డే లైట్ (న్యాచురల్ లైట్ సిస్టం), (2) ఎలక్ట్రికల్ రూమ్స్ మరియు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, మార్కెట్ అధికారి డి. డి.పద్మ హర్ష డి.ఎం. ఓ స్వరణ్ సింగ్, మునిసిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజీనామా చేయడానికి సిద్ధమా..?
- బీఆర్ఎస్ దళిత నాయకులు



వనపర్తి రూరల్ : మంత్రి నిరంజన్ రెడ్డి భూకబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేయడానికి మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఒకవేళ భూకబ్జాలకు పాల్పడలేదని తెలితే రఘునందన్ రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారా.. అని బీఆర్ఎస్ దళిత నేతలు ప్రశ్నించారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ దళిత నేతలు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ,టౌన్ ఉపాధ్యక్షులు గంధం విజయ్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి భూకబ్జాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే రఘునందన్‌రావు వ్యాఖ్యాలను ఖండించారు. భాజపా పార్టీ సొంత ఏజెన్సీ తో కానీ ఇతరత్రా ఏజెన్సీ లతో సర్వే చేయించుకోవచ్చని వారన్నారు చూపిస్తే చూపించిన వారిపై రిజిస్ట్రేషన్ చేయడానికి మంత్రి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిరంజన్ రెడ్డి పై ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే ఇక్కడి నాయకులు రఘునందన్‌రావుకు సుపారీ ఇచ్చి తప్పుడు ఆరోపణలు చేయి స్తున్నారని నిజా నిజాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలని లేదంటే మేము కూడా మీ నియోజకవర్గానికి వచ్చే మీపై కూడా లేనిపోని నిందలు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రి ఎలాంటి వారో నియోజకవర్గ ప్రజలకు తెలుసని మీరు ఎన్ని అబద్ధపు మాటలు చెప్పి రాజకీయంగా లబ్ది పొందాలను కుంటున్నారో నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఉపాధ్యక్షులు మంద రాము, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ద్యారపోగు శంకర్, యూత్ ఉపాధ్యక్షులు గొర్ల ప్రేమ్ ,నాయకులు పసుపుల చంద్రయ్య, గంధం మద్దిలేటి ,బంకల రవి, సురేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్



వీపనగండ్ల : ఎన్నికల హామీలను బీఆర్ఎస్ పార్టీ విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గోదాల బీరయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల రుణమాఫీ , నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు , డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం,దళితులకు మూడెకరాల భూ పంపిణీ హామీలను అమలు చేయ డంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్‌హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గోదల బీరయ్య యాదవ్ , ఉపాధ్యక్షులుగా చిన్నయ్య ,సత్యనారాయణ గౌడ్ , శివుడు , వెంకటరామిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా కాకాన్ శివకుమార్ , కోశాధికారిగా లక్ష్మి నారాయణ , సహకార దర్శులుగా రాందాస్, కురుమూర్తి , ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా మద్దిలేటి , రాజు బాలరాజ్, విష్ణు , సురేష్, ఆంజనేయులు, వెంకటస్వామి, పెంటయ్య , విష్ణు చారి , భాస్కర్ గౌడ్ , వెంకటయ్య , గోవిందు , ఆంజనేయులు , బిచ్చన్న వెంకటేష్, కురుమయ్య , శ్యాములు , హరీష్ , ఈశ్వర్, శేఖర్ ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, ఎస్టీ సెల్ , కిసాన్ సెల్ కమిటీలను ఎన్నుకొని, నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

విధులను బహిష్కరించిన న్యాయవాదులు



వనపర్తి రూరల్ : హైదరాబాద్లో రాజేంద్రనగర్ కోర్టులో పనిచేస్తున్న న్యాయవాది ఏ రవీందర్‌రెడ్డిని కొంతమంది దుండగులు దాడి చేసి హత్యాయత్నం చేయాలని చూసినందుకు నిరసనగా బుధవారం ఈ సంఘట నను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్‌లకు చెందిన న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు తెలియజేశామని అందులో భాగంగా వనపర్తి జిల్లా కోర్టు సముదాయంలో అన్ని కోర్టు పనులను బహిష్కరించి గేటు ముందు నిరసన కార్యక్రమాన్ని తెలిపినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీ. మోహన్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై దాడులు చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఇంకోసారి ఇలాంటి కేసులు పునరావృతం కాకుండాచూడాలని కోరారు. ఈ కార్యక్ర మం లో ఉపాధ్యక్షులు డీ కృష్ణయ్య ఏ అనంతరాజు సెక్రటరీ మహమూద్ ట్రెజరర్ ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ రఘు కదిలిపాషా మహిళా ప్రతినిధి జయలక్ష్మి సీనియర్ న్యాయవాదులు నాగేశ్వర్ ఎన్ పురుషోత్తం ధారా వెంకటేష్ అశోక్ రావు, ఎండి షాకీర్ హుస్సేన్ . పీ తిరుపతయ్య , నాగవర్ధన్ రెడ్డి, ఏ భరత్ కుమార్, నరేందర్, శంకర్, కిషోర్‌రెడ్డి , కే విజయ భాస్కర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు అన్నీ సౌకర్యాలు కల్పించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నవతెలంగాణ - వనపర్తి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కూలీలకు గతంలో కల్పించిన సౌకర్యాలు అన్నీ కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి మండలం చందాపూర్ పెద్ద తండాగ్రామాల పరిధిలో పనిచేస్తున్న సంఘం ఆధ్వర్యంలో బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు కూలీలతో సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో ఉపాధి పనుల ప్రారంభం నుంచి అనేక ఆందోళన పోరాటాల ఫలితంగా సాధించుకొన్న కూలీల సౌకర్యాలను బీజేపీ ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసిందన్నారు. గతంలో ఉపాధి పనుల దగ్గర నీడ కోసం టెంట్లు ఉండేవన్నారు. ప్రతి గ్రూపున కు ఒకరు మంచి నీళ్ళు అందించె కూలీ మనిషి ఉండేవారన్నారు. కూలీలకు పని ముట్లను సరఫరా చేసేది, కూలీల పని ముట్లకు రోజు వారీగా 5టీ 10 రూపాయలు ఇచ్చేవారన్నారు. వేసవి కాలం వచ్చిందంటే సమ్మర్ అలవెన్స్ కింద పని చేసిన కూలీకి అధనంగా వేత నం ఇచ్చేదన్నారు. మేట్లకు కమీషన్ వచ్చేదన్నారు. కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎడ్ బాక్స్ ద్వారా ప్రథమ చికిత్స సౌకర్యం ఉండేదన్నారు. ఈ సౌకర్యాలన్నీ బీజేపీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా రద్దుచేసి, కేంద్ర బడ్జెట్ లో ఉపాధికి కేటాయింపులు సగానికి సగం తగ్గించిందన్నారు. నిత్యావ సర వస్తువుల ధరలు బానుడిలా బగబగ మండుతూ ప్రజలకు భారాలౌతుంటే, ఉపాధి లో మాత్రం కూలీ రేట్లు పెంచటం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యవసాయ కూలీలపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా గతంలోని సౌకర్యాలన్ని యధావిధిగా కొన సాగించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధిలో రోజు కూలి రూ.600లు ఇవ్వాలని, 100 రోజుల నుంచి 200 రోజులకు పని దినాలు పెంచాలన్నారు. సమ్మర్ అలవెన్స్ లను పునరుద్ధరించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దతాండ ఫారెస్ట్ ఏరియా పనుల దగ్గర రెండు గ్రామాల కూలీలు షే కార్డులతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్, దివాకర్, పెంటమ్మ, బాల్య నాయక్ (మాజి సర్పంచ్) తిరుపతయ్య, జయమ్మ మోహన్ నాయక్, భావని, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

ఆత్మకూరు : మండలంలోని మూలమల్ల గ్రామంలో బుధవారం చేపడ్తున్న ఉపాధి పనులను సందర్శించి కూలీల నుంచి సంఘ సభ్యత్వం చేర్పించినట్లు ఎస్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా కూలీలకు కూలి డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం చేసిన కొన్ని వారాలకు సంబం ధించిన కూలి డబ్బులు సైతం రాలేదని కూలీలు ఆవేదన వ్యక్తపరచినట్లు చెప్పారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ప్రదేశంలో టెంట్లు , ఓఆర్ ఎస్ ప్యాకెట్లు , మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 200 రోజులు పని కనిపించాలని, రోజుకు రూ.600 రూపాయలు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో..



ఆత్మకూరులో..

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - వనపర్తి



వనపర్తిలో..

ఐకేపీ వీఓఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తమ సమస్యల సాధన కోసం ఐకేపీవీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటితో మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పాల్గొని ప్రసంగించారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకేపీ వీవో ఏల సమస్యలు పరిష్కరించాలని, 2023 ఏప్రిల్ 3 నుంచి 16 వరకు ఆన్లైన్ పనులు బంద్ చేస్తామని ,ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బీ.ఓ.ఏ లు సమ్మె చేస్తామని ప్రభుత్వానికి ముందే సమ్మె నోటీసు ద్వారా ప్రభుత్వానికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. సమ్మె చేసిన ఇంతవరకు ఎలాంటి వేతనాలు పెంచలే దన్నారు. తొమ్మిది డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతున్నదన్నారు.వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధా రణ భీమా,ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిం చాల న్నారు. సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీవోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఏడు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్టులతో సంబంధం లేని ఆన్లైన్లో పనులతో సహా ఇతర పనులు చేయించ రాదన్నారు. వీవోఏలు పైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్.హెచ్. జీలకు వీఎల్ఆర్ అభయాస్తం డబ్బులు చెల్లించాలన్నారు. ఎస్ హెచ్ జీ, లైవ్ మీటింగ్ రద్దు చేయాలన్నారు. సీపీలు గా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం నిరవధిక సమ్మె కొనసాగు తున్నద న్నారు.సమ్మె విజయంతానికి వీవోఏ లందరూ ఐక్యం గా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పట కైనా దిగివచ్చి సమస్యలు పరిష్క రించి సమ్మెను విరమణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నంది మల్లరా ము లు, ఐకేపీవీవోఏ ఉద్యోగుల సంఘం మండల కార్య దర్శి కవిత, నాయకులు హేమలత, బాలీశ్వరమ్మ , భరత్ పాల్గొన్నారు.

వీపనగండ్ల : ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లాసహాయ కార్యదర్శి సూర్యవంశం రాము అన్నారు. మండల కేంద్రంలో మహిళాసమైక్య కార్యాలయం ఎదుట ఐకేపీ వీవోఏలా సమస్యలు పరిష్కరించాలని డిమా ండ్ చేస్తూ సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మద్దతు తెలిపి మా ట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బా లేశ్వరయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు రామన్ గౌడ్ , కొమ్ము రవి, సత్యం నాగ య్య ,రవి, ప్రసాద్ ,నాగలక్ష్మి , ప్రసాద్,పుష్పావతి ,య శోద, నాగమణి, శివ తదితరులు పాల్గొన్నారు .

చిన్నంబావి :
మండల కేంద్రంలో తాహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఐకేపీ వీఓఏల సంఘం చిన్నంబాయి మండల కమిటీ ఆధ్వర్యంలో దీర్ఘకా లికంగా పెండింగ్లో ఉన్న వారి సమస్యలను పరిష్క రించాలని ఏప్రిల్ 17 నుంచి చిన్నంబావి తాహ సీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేప ట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోశా ధికారి సరస్వతి , స్వాతి , కవిత, కురుమయ్య బండా రు శివుడు, శాంతయ్య , వెంకటయ్య, సుజాత , భాగ్యలక్ష్మి , శిల్ప, ప్రశాంతి ,లక్ష్మయ్య పాల్గొన్నారు.

కొత్తకోట : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఐకేపీ వీవోఏ లు చేస్తున్న సమ్మె బుధవారం నాటితో మూడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏల సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మదనాపురం ఐకేపీ వీవోఏలు తాహసీల్దార్ నరేందర్, ఎంపీ డీవో నాగేంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ వీవో ఏలుగా గత 19 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తు న్నారని వీరికి చాలీచాలని వేతనం రోజువారీగా రూ.130లు మాత్రమే ప్రభుత్వం లెక్క గట్టి నెలకు రూ.3900లు చెల్లిస్తున్నారన్నారు.అజ్జకొల్లు ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి వీవోఏ లకు మద్దతు తెలిపి తమ వంతుగా పూర్తిగా సహకరిస్తానని చెప్పారు. మహిళలతో వెట్టి చాకిరీ చేయించుకోవడం సరైంది కాదని వెంటనే వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షుడు నర్సి ంహ, అరుణ, శ్రీలత, శ్రీనివాసులు, మంజులత, నీర జ, పల్లవి, విమల, శ్రీవాణి, స్వప్న . క్రాంతి, శ్రీమణి, సంధ్య , కరివేన శ్రీలత, ద్వారక మహి శ్రీలత, రజిత , పద్మ , రూప రజిత , జయమ్మ , సువర్ణ , నారా యణ , జమ్మణ్ణ, మన్యం తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో..



వీపనగండ్లలో..



చిన్నంబావిలో..

వడ్లు కొనుగోలు చేయాలి : రైతు సంఘం జిల్లా కార్యదర్శి



నవతెలంగాణ - వనపర్తి

మార్కెట్ వరి కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర ఆచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ వరి కొనుగోలు కేంద్రం, చినగుంటపల్లి వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు బుధవారం సంద ర్శిం చారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి మాట్లా డుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు దాదాపు 7 .8 రోజుల క్రితం వడ్లు తెచ్చి ఆరబెట్టారన్నారు. నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయడమే గాని, కాంటాలు మాత్రం చేయడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే వడ్లతో నిండిపోయి స్థలాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ఏర్పాటు చేసుకొని కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయాలని అన్నారు.వ్యవసాయ మార్కెట్ వారు నీటి కుండలనైనా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ప్రతి వరి కొనుగోలు కేంద్రం దగ్గర నీటి వసతి ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్లో ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని, గతంలో వ్యవసాయ శాఖ మంత్రికి సీపీ ఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించామని గుర్తు చేశారు. ఆ సందర్భంగా మంత్రి సానుకూ లంగా స్పందించి ఐదు రూపాయల భోజనం ఖచ్చితంగా ఏర్పాటు చేయిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. అధికారులు స్పందించి తాగునీరు భోజన వసతి కల్పించాలన్నారు. యుగంధర్. హుస్సేన్. నరసింహ. బుక్కలయ్య. రామస్వామి. కృష్ణయ్య. వెంకటయ్య భాగ్యమ్మ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

వీపనగండ్ల : మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.అనంతరం మండల పంచా యతీ కా ర్యదర్శుల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా శ్రీకాంత్ ఉపా ధ్యక్షులుగా శ్యాంసుందర్, జ్యోతి , జనరల్ సెక్రెటరీగా బాల శేషు ట్రెజర్ గా రాజశేఖర్, మీడియా సెల్ కన్వీనర్ గా నరేష్ గౌడ్ , జిల్లా సమన్వయకర్త రాజ బాబు, జాయింట్ సెక్రట రీగా రాము , రాజునాయక్ కార్యవర్గ సభ్యులుగా రామకృష్ణ, కురుమన్న , రాఘవేంద్ర రెడ్డి, విక్రమ్ , వహీద్‌లను ఎన్నుకున్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు సహకరించాలి

వీపనగండ్ల : మండలంలోని తూముకుంట ,బొల్లారం గ్రామాలలో ప్రజలకు వైద్యశాఖ ఆధ్వర్యంలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా 17 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిం చుకోవాలని కోరారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు పాటు మందులు వాడాలని సూచి ంచారు. వ్యాధిగ్రస్తులు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని మందులు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్ హెల్త్ అసిస్టెంట్ జాంగిర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేచింతలలో "బలగం 'చిత్ర ప్రదర్శన



ఆత్మకూరు : మండలంలోని రేచింతల గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామ చౌరస్తాలో ఎల్ఈడీ తెరపై ప్రజలకు ఉచితంగా 'బలగం' చిత్రప్రదర్శన చేశారు.ఈ చిత్ర ప్రదర్శనను మాజీ సర్పంచ్ కీర్తిశేషులు మురళీధర్ రావు కుమారుడు లక్ష్మణరావు, ప్రస్తుత సర్పంచ్ సరోజ రాఘ వేందర్, సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శన చేయించారు.ఈ సందర్భంగా ప్ర జలు తమ అభిప్రాయాలు తెలిపారు.ఈ సినిమాలో బంధాలు, అను బంధాలపై మంచిగా ఉన్నదని పేర్కొన్నారు. చిత్ర ప్రదర్శన చేయించిన వారికి గ్రామస్తులు అలివేలు బిసన్న, కుమ్మరి వెంకటన్న, వార్డు మెంబర్ భాస్కర్, ఉప సర్పంచ్, కుమ్మరి నరసింహా తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



ఆత్మకూరు : అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా బుధవారం ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో చిన్నచింతకుంట మండలంలో కస్తూర్బా బాలికల వసతి గృహంలో అగ్నిమాపకం ద్వారా అగ్ని నివారణ చర్య లను, అగ్ని ప్రమాద సమయంలో తమని తామూ ఎలా రక్షించుకోవాలి, వసతి గృహంలో సిలిండర్‌ను ఎలా వాడాలో ప్రత్యక్షంగా ప్రదర్శించి విద్యా ర్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అధికారి జే శ్రీనివాసరావు, సంజీవరెడ్డి జమేధర్, కే నరసింహారెడ్డి ఫైర్ మాన్, భానుచందర్, పీ. వెంకటేశ్వరరావు, నాగరాజ్, కస్తూర్బా ఉపాధ్యాయ, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఆత్మకూరు : పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సింగిల్ విండో)కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకా ంతరెడ్డి, డైరెక్టర్లు మాసన్న, శ్రీనివాసులు, సహదేవుడు, వెంకటేశ్వరరెడ్డి, శ్రావణి రామయ్య ,మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమీషనర్ రమేష్, తహసిల్దార్ సింధుజ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్ స్థానిక సీఐ ఎస్ రత్నం, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, వివిధ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మానసిక రోగులకు వైద్య పరీక్షలు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక రోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ అంబుజా34 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లుడాక్టర్ రాజశేఖర్ తెలిపారు . వీరికి ప్రతినెల సరిపడా మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని, ఇంకా ఎవరైనా మానసిక సమస్యలు ఉన్నవారు డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు.

విద్యుదాఘాతంతో ఎద్దుల మృతి

ఆత్మకూరు : ఎద్దులు మృతి చెందిన ఘటన అమరచింత మం డలంలోని సింగంపేట గ్రామంలో బుధవారం వెలుగులోకివచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. సింగంపేట గ్రామానికి చెందిన బోయ శేఖర్ తన వ్యవసాయ పొలంలో మంగళవారం సాయంత్రం చేనుదున్నుతుండగా సమీపంలో కరె ంటు తీగలు గత గురువారం ఈదురుగాలుల సందర్భంలో వైర్లి కిందకు వా లాయి. అయితే వాటికి కరెంటు సరఫరా తీసేసినట్లు శేఖర్ అనుకున్నాడు. కాని మంగళవారం సాయంత్రం తన ఎద్దులతో చేను దున్నుతున్న సందర్భంలో ఎద్దులు బెదిరి కాస్త ముందుకు తీగల దగ్గరకు వెళ్లడంతో తీగలు తగిలి ఎదులు అక్కడికక్కడే మృతి చెందాయని పేర్కొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
గురువారం 20 ఏప్రిల్ 2023

పార్టీకి ద్రోహం చేసే వారిపై చర్యలు తప్పవు

• ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి: బీఆర్ఎస్‌లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మండల పరిధిలోని ఎల్లికట్టలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ ఏర్పాటుచేసిన కార్యకర్తల ఆత్మీయసమ్మేళనంలో పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన వారిపై సీఎం కేసీఆర్‌తోపాటు, మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. నియోజకవర్గాలలో ఏ కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకే ఉండాలన్న సీఎం ఆదేశాలను వారు తుంగలో తొక్కారని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తుంటే ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, ఎంపీపీ మనోహర, జెడ్పీటీసీలు విజితారెడ్డి, దశరథనాయక్, వైస్‌ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి

• టీడబ్ల్యూజేఎఫ్



నవ తెలంగాణ -కందనూలు

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర డిమాండ్ చేస్తుంది. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో బుధవారం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామచంద్రయ్య, కార్యదర్శి కాలూరి శ్రీను మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడకముందు జర్నలిస్టులకు వివిధ హామీలు ఇచ్చిందని వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అద్దె ఇళ్లలో జర్నలిస్టులు కిరాయిలు కట్టలేక వివిధ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీప్రకారం ఇండ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమర్ల భాస్కర్, ఉపాధ్యక్షుడు పందిరి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదం పరమేష్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, రమేష్ పాల్గొన్నారు.

వీవోఏల మండల కమిటీ ఎన్నిక

వంగూరు : మండల వీవోఏల నూతన కమిటీ సీఐటీయూ బండపల్లి శివరాములు, బాలస్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు లక్ష్మమ్మ, అధ్యక్షుడు మీసాల జంగయ్య, ఉపాధ్యక్షుడు దొడ్డి సువర్ణ, ప్రధాన కార్యదర్శి బండపల్లి రామస్వామి, సహాయ కార్యదర్శి లక్ష్మి, కో-శాధికారి జ్యోతి, సభ్యులు రవికుమార్, వీరయ్య, రాజేందర్, బాలస్వామి, జగపతి, తిరుపతి న్నికైయ్యారు.

మతసామరస్యాలకు ప్రతీక రంజాన్



నవ తెలంగాణ -వెల్దండ

మతసామరసానికి ప్రతీక రంజాన్ పవిత్ర మాసం అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఉన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణంలో టిఆర్ఎస్ అధ్యక్షుడు భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జైపాల్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సర్వ మతాలను సమానంగా చూస్తూ వారి ఆచార వ్యవహారాలకు అనుగుణంగా దుస్తుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే తోఫాను ముస్లింలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ నిరంజన్, జెడ్పీటీసీ విజిత రెడ్డి ఎంపీటీసీలు జ్యోతి నిరంజన్, ఉమా విజయేందర్ రెడ్డి, కో -ఆప్షన్ అలీ, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, డైరెక్టర్లు జయప్రకాష్, శ్రీకాంత్ రైతు అధ్యక్షులు భాస్కర్ రావు, బైరాపూర్ సర్పంచ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, టీఆర్ఎస్ నాయకులు పెద్దయ్య యాదవ్, అలీ, రాజు, దేవేందర్, బిమయ్య శ్రీను, నర్సింహ, రవి, ఆనంద్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలి : బీఎస్పీ

నవ తెలంగాణ- కందనూలు

మండలంలోని తూడుకుర్తి పంచాయతీ కార్యదర్శి విధుల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని, అతడిని వెంటనే విధుల నుంచి తొలగించాలని బీఎస్పీ ఆధ్వ ర్యంలో డీపీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారిగా కాకుండా, అధికార పార్టీ ఎంపీపీ వ్యక్తిగత సహాయకుడిగా పనిచేయడానికి పంచాయతీ కార్యదర్శి అధిక సమయం కేటాయిస్తున్నాడని ఆరోపించారు. జీతం కూడా ప్రజాధనం నుంచి కాకుండా, అధికార పార్టీ ఎంపీపీ జేబుల్లోంచి తీసుకోవాలని కోరారు. ప్రజల కోసం కాకుండా కేవలం అధికార పార్టీకోసమే పనిచేస్తున్న, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులకు అక్కర్లేదని డీపీవోకు తెలిపారు. తక్షణమే పంచాయతీ కార్యదర్శిపై శాఖపరమైన చర్యలు తీసుకుని, నిష్పక్షపాతంగా పనిచేసే నూతన కార్యదర్శిని నియమించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు కలాన్, బీకేపీ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి శ్రీకాంత్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ



నవ తెలంగాణ- కోడేరు

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బావాయిపల్లిలో ఉపాధిహామీ కూలీలతో కొల్లాపూర్ టీడీపీ తాలూకా ఇన్‌చార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ మాట్లాడారు. టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తేనే కొల్లాపూర్ తాలూకా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ, మండల అధ్యక్షుడు ఉడత రామస్వామి యాదవ్, కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వి సుధాకర్, గోపాలకృష్ణనాయుడు, మైబుస్, భీమిని కురుమయ్య ఉన్నారు. అదే విధంగా జనంపల్లిలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలు విస్తరించాలి

బిజినేపల్లి: ఆర్టీసీ లాజిస్టిక్స్ కార్గో సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలని మహబూబ్నగర్, మెదక్ జిల్లాల రీజియన్ ఎన్ దేవేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో కార్గో సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీ లించి ప్రజలకు కార్గో సేవలను విస్తరించేలా కృషి చేయాలని చెప్పారు. అన్ని దుకాణ సముదాయాలకు కార్గో సేవలను తెలియజేయాలని చెప్పారు. కార్యక్ర మంలో శివ కృష్ణ, ఆర్ఎంఈ రాజు, డీఎంఈ సి జయపాల్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

తాడూర్ : ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 7, 6వ వార్డులో సైబర్‌నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగాయని, ఆన్‌లైన్ మో సాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. బ్యాంకు అధికారులుగా మాట్లాడేవారిని, రుణాలు ఇస్తామని చెప్పే వారిని నమ్మొద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల సమాచారాన్ని డయల్ 100కు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ సిబ్బంది, నవ తెలంగాణ రిపోర్టర్ గడ్డం బంగారయ్య, డిప్యూటీ సర్పంచ్ బుచ్చయ్య, గ్రామ పెద్దలు గడ్డం రాములు, భీమయ్య, కృష్ణయ్య, పాప గళ్ల బలరాం, గుడ్లన్నార్వ నరేష్, భారతమ్మ, భీమమ్మ కేరళ, రామస్వామి, జంగమ్మ పాల్గొన్నారు.



వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



తెలకపల్లిలో..



కల్వకుర్తి టౌన్‌లో..

• రాష్ట్ర యునైటెడ్ మెడికల్ యూనియన్ అధ్యక్షుడు ఫసియొద్దీన్

నవతెలంగాణ - తెలకపల్లి

వీవోఏల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పసియొద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మెకు మద్దతు ప్రకటించి వారు మాట్లాడారు. అనంతరం వీవోఏలు ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. గత 3రోజులు నుంచి వీవోఏలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెచేస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని అయన ప్రశ్నించ్చారు. 18సంవంత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామజికంగా సేవలు అందిస్తుంటే వారికీ ప్రభుత్వం రూ. 3900 రూపాయలు పారితోషికం ఇవ్వడం సిగ్గు చేటు అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని, లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జి లక్ష్మణ్‌తో పాటు వీవోఎల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న ఐకేపీ ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలో ఐకేపీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు బుధవారం ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఐకేపీ ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో జాప్యం చేస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించి ఐకేపీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పెద్దకొత్తపల్లి: వీవోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘం అధ్యక్షుడు గండు వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు. తాము చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకుందని అన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సావిత్రి, కో-శాధికారి జగన్ మోహన్, వివో ఓలు శివలీల, తిరుపతమ్మ, జగన్మోహన్, రాజు, గిరిజ, రజిత, సురేఖ, పార్వతమ్మ, రమేష్, ప్రవీణ్ కుమార్, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- తిమ్మాజీపేట

అర్హులైన వీవోఏలను సీసీలుగా గుర్తించాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో బుధవారం మూడవరోజు మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షురాలు సుమలత మాట్లా డుతూ.. మహిళల అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు కు కృషిచేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అలాగే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సాహం నుంచి వారికి లోన్స్ ఇప్పించి తిరిగి సక్రమంగాలోన్ చెల్లించేవిధంగా ప్రోత్సహిస్తున్నామని, అన్నిరకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్న మమ్ములను ఈ ప్రభుత్వం గుర్తిస్తే లేదన్నారు. అర్హత కలిగిన ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనం రూ. 26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్ర మంలో వీవోఏలు కళావతి, జ్యోతి, సలేహా, యాదమ్మ, ఇందిరా, సువర్ణ, శీను, సుజాత, నాగమణి, నర్మద, రేణుక తదితరులు ఉన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



తిమ్మాజీపేటలో..

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి: సీపీఐ

నవతెలంగాణ -తాడూరు

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, మోదీని గద్దెదించాలని సీపీఐ రాష్ట్ర కా ర్యదర్శి వర్గ ఏం బాలనరసింహ అన్నారు. బుధవారం మండలంలోని బీజేపీ హటావో దేశ్‌కో బచావో సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర మూడోరోజు గుంత కోడూరు చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వ విధానాలను వలన దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు తెలియపరుస్తున్నామని అన్నారు. రాజ్యాంగానికి ఆర్థిక వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తుల చేతులలో పెట్టుకున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన అనంతరం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ అన్ని రకాల వస్తువులపై ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మారేడు శివశంకర్, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ కుతుబుద్దీన్, సీపీఐ తిలకపల్లి మండల కార్యదర్శి వి రవీందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుగౌడ్ ప్రేమ్‌కుమార్ నరేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశముని అంజి, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు, చంద్రయ్యగౌడ్, వి నిరంజన్‌గౌడ్, శ్రీనివాసులు, ఆంజనేయులు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారుల కమ్యూనిటీ భవనానికి భూమిపూజ : ఎమ్మెల్యే బీరం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రాష్ట్రంలోని అన్ని రంగాలలో పనిచేస్తున్న ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కల్వకోలు లో సీడీఎఫ్‌డీ ద్వారా మంజూరైన రూ. 10 లక్షలతో నూతన మత్స్యకారుల కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మత్యకా రుల కుటుంబాలకు ఎన్నో రాయితీలు అందజేస్తున్నారని, మత్స్యకారుల కు టుంబాల్లో వెలుగులు తీసుకురావడమే కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రజ్వల, ఎంపీటీసీలు తరారి వెంకటస్వామి, లక్ష్మీదేవమ్మ, నరసింహ, గ్రామ ఉపసర్పంచ్ పుట్ట రాముడు, గ్రామ టీఆర్ ఎస్ అధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు కొండ శ్రీనివా సులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకు చేరిన పాఠ్యపుస్తకాలు: డీఈవో

నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఉచిత పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటున్నాయని డీఈవో గోవిందరాజులు తెలిపారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి నుంచి వస్తున్న పాఠ్యపుస్తకాలను భద్రపరుస్తున్న తీరును ఆయన బుధవారం పరిశీలించారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతినుంచి పదోతరగతి ఇప్పటి వరకు చదువుతున్న వారు జిల్లాలో మొత్తం 80,172 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వారికి 6లక్షల 25వేల వంద పాఠ్యపుస్తకాలు అవసరం కాగా నేటి వరకు 1లక్ష 34వేల 420 పాఠ్యపుస్తకాలు ఇప్పటికే జిల్లాకు చేరుకు న్నాయని, ఇంకా 4లక్షల 93వేల 680 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరి వరకు పూర్తిస్థాయిలో చేరుకో నున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో పున:ప్రారంభం రోజునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప పదుస్తుల తోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించాలన్న ఉద్దేశంతో ముందస్తుగానే జిల్లాకు పాఠ్యపుస్తకాలు ఏకరూప చేరుకున్నాయని డీఈవో తెలిపారు. ఇందులో ఒకటోతరగతి నుంచి పదోతరగతి విద్యాసంవత్సరానికి సంబంధించి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమాల ఉచిత పాఠ్యపుస్తకాలు ఉన్నాయన్నారు. ఈ నెలాఖరులోగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయిలో అన్ని తరగతుల పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరే అవకాశం ఉందని డీఈవో తెలిపా రు. జిల్లాలో లోకల్‌బాడీ ప్రభుత్వ 566ప్రాథమిక, 128ప్రాథమికోన్నత, 131 ఉన్నత పాఠశాలలు మొత్తం 825, 20కస్తూర్బా, 2 ఆదర్శ పాఠశాలలు, 11మ హాత్మాజ్యోతిబాపూలే గురు కులాలు, 14 సోషల్‌వెల్ఫేర్ గురుకుల పాఠశాల లు, 3ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు, 3మినీ గురుకులాలు, 4మైనార్టీ గురుకుల పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ బడులకు విద్యాశాఖనే నేరుగా ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తుందన్నారు. మొత్తం 961పాఠశాలల్లో చదివే విద్యార్థులం దరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేందుకు ఈ సంవత్సరం ముందస్తుగానే ఏర్పాట్లు చేస్తున్నామని డీఈవో గోవిందరాజులు తెలిపారు. ఆయనతోపాటు పాఠ్యపుస్తకాల పర్యవేక్షణాధికారి కార్యాలయం పర్యవేక్షకులు నాగేందర్, సిబ్బంది సునీల్, సాయి, విశ్వనాథ్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

• కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాన- కందనూలు

రూర్బన్ కింద మంజూరైన అన్ని అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మనుచౌదరితో కలిసి రూర్బన్‌కు సంబంధించి మౌళిక సదుపాయాలు కల్పించేందుకు గుర్తించిన శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రూర్బన్ పథకం కింద పెద్దకొత్తపల్లి మండలాన్ని ఎంపికచేసి మండలంలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు నిధులు మంజూరుచేసి సంవత్సరాలవుతున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి నిధులను సద్వినియోగం చేసుకో లేదన్నారు. పంచాయతీ రాజ్‌శాఖ, ఎస్ఈ డబ్ల్యూ ఐడీసీ, మిషన్ భగీరథ, అటవీ శాఖ, పర్యాటక శాఖల ద్వారా మండలంలో చేపట్టాల్సిన మౌళిక సదుపాయాలపై సమీక్షించారు. పనులను త్వరగా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని లేని పక్షంలో నిధులు వృథాయ్యే ప్రమాదం ఉందన్నారు. త్వరగా పనులు పూర్తిచేసి నిధులను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. లైబ్రరీల ఏర్పాటు, మినీ స్టేడియం, పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలతో మరుగుదొడ్లు, శీతల గిడ్డంగుల ఏర్పాటు, మార్కెటింగ్ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, డీఎఫ్‌వో రోహిత్ గోపీడీ, డీఆర్‌వో పీడీ నర్సింగ్‌రావు, ఈఈ పంచాయతీ రాజ్ దామోదర్‌రావు, ఇంట్రా ఈఈ శ్రీధర్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

నష్టపరిహారం అందించాలని వినతి



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి82 కాల్వ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మండలానికి చెందిన రైతులు ఎమ్మెల్యే గుర్కాజైపాల్ యాదవ్ కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భూముల కోల్పోయిన రైతులకు డబ్బులు 182 కోట్లు గాను రూ.155 కోట్లు చెల్లిందని, ఇంకా 27 కోట్ల రూపాయలు త్వరలోనే రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ అభివృద్ధికి రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటుం దని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు రైతులు అల్వాల్, యాదయ్య, మల్లయ్య, శ్రీను, బాలస్వామి, వెంకటయ్య, సత్యనారాయణ, శీను, బొక్కల లక్ష్మయ్య వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు విజితా రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూపతిరెడ్డి, రైతు సమన్వయ సమితి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ జయప్రకాష్, వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, డైరెక్టర్లు శ్రీకాంత్, తాసిల్దార్ చంద్రశేఖర్, నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

యూనియన్లకు అతీతంగా ఆర్టిజన్‌లు సమ్మెలో పాల్గొనాలి

నవతెలంగాణ- కల్వకుర్తి



యూనియన్లకు అతీతంగా ఆర్టిజన్ ఉద్యో గులందరూ ఈనెల 25 నుంచి చేపట్టబోయే సమ్మెలో పాల్గొనాలని విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 నాగర్‌కర్నూల్ డివిజన్ కార్యదర్శి పాలాది పరశురాములు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సంస్థల యాజమాన్యం మొండివైఖరి అవలంబిస్తూ ఆర్టిజన్ ఉద్యోగులతో పాటు కొత్త జూనియర్ లైన్మెన్లకు తీరని అన్యాయం చేసిందని ఆయన అన్నారు. ఏడు శాతం పీఆర్సీ ప్రకటించడంతో కింది స్థాయి ఉద్యోగులకు ఎలాంటి ఉపయోగముందదన్నారు. ఆర్టిజన్లకు 50 శాతం పీఆర్‌సీ వర్తింపజేయాలని. అదేవిధంగా కొత్త జేఎల్ఎంలకు అదనంగా పిఆర్సి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులు సమ్మె సంపూర్ణ మద్దతు ప్రకటించి విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కోరారు.

నేటితో ముగియనున్న పదోతరగతి మూల్యాంకనం ప్రక్రియ

• డీఈవో డాక్టర్ గోవిందరాజులు



నవతెలంగాణ -కందనూలు

పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకనం గురువారంతో ముగియనున్నట్లు డీఈవో డాక్టర్ గోవిందరాజులు అన్నారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13న ప్రారంభమైన మూల్యాంకనం విరామం లేకుండా నిర్విరామంగా కొనసాగుతోంది. బుధవారం సాయంత్రం నాటికి 1,19,351 పదోతరగతి జవాబు పత్రాలు మూల్యాంకనం చేయడంతో 90.1శాతం ముగిసినట్లు క్యాంపు అధికారి, డీఈవో గోవిందరాజులు తెలిపారు. మిగిలిన 1,2408 జవాబు పత్రాలను గురువారం సాయంత్రానికి పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మూల్యాంకన కేంద్రంలో ప్రతి రూంను తనిఖీచేసి ఉపాధ్యాయులు చేసే మూల్యాంకనం ప్రక్రియను డీఈవో పరిశీలించారు. ఈ మూల్యాంకనంలో అదనపు క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, నాగర్‌కర్నూలు, వనపర్తి జిల్లాల ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారులు రాజశేఖర్‌రావు, మధుకర్, ఉమ్మడి పరీక్షల సహాయ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్ జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, సిబ్బంది వెంకటేశ్వరశెట్టి, వెంకటయ్య, వెంకట్, సునీల్, కృష్ణా, సాయి, ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టు ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

బండ్ల చంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి



ధరూర్ : గద్వాల నియోజకవర్గ సీనియర్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసు కున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు హైదరాబాదులోని వారి స్వగృహానికి చేరుకొని ఆయన్ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవమ్మ ఉన్నారు.

విద్యార్థులు వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



ధరూర్ : విద్యార్థులు వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ, ఏకలవ్య మోడల్ గురుకులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 22నుంచి మే 6 వరకు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల. గట్టులో బాలికలకు ప్రత్యేకంగా నిర్వ హించ బడుచున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఏక లవ్య మోడల్ గురుకులాల నుంచి 2000 మంది బాలికలు ఈ శిబిరంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు సైన్స్, చిత్రలేఖనం, నాట్యం, సంగీతం వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్యాలను ఈ శిబిరం ద్వారా అందజే యనున్నారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లోరెన్స్ రాణి , జిల్లా సమన్వయ అధికారి రఘు, ప్రిన్సిపాల్ సీ.హెచ్. వాణి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజుకు ఆరొందలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కో కన్వీనర్



ఊట్కూర్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో సక్రమంగా అమలు పరిచి రోజుకు రూ600లు కూలి చెల్లించడంతో పాటు 200 రోజుల పాటు పని కల్పించాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ జీ. వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపులో భాగంగా "ఉపాధి కేంద్రాల పరిశీలన కార్యక్రమం"లో భాగంగా బుధవారం మండలంలోని నిడుగుర్తి,పెద్దజట్రం గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు నీరు,నీడ వసతి, పనిముట్లు ఇవ్వకుండా అధికారులు కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న విషయం బృందం దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. పెద్ద జట్రం గ్రామంలో దాదాపు 150 మందికి గత సంవత్సరం చేసిన పనులకు కూలి చెల్లించలేదన్న విషయం తమ దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అధికారులు కూలీలకు వెంటనే గత సంవత్సరం బకాయి కూలి డబ్బులు చెల్లించాలని, లేనిచో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. కేంద్ర బడ్జెట్ కొత్త ప్రతిపాదనలని సమీక్షించి బడ్జెట్‌ను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు శంకర్, ఉపాధి కూలీల గ్రూపు నాయకులు శివమోళ్ల సంజప్ప, బోయ రాములు, బజార్ హనుమంత, మహదేవమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి..

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని అక్షర భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కనకరాయుడు ఈశ్వర్, బాబు, తిప్పయ్య, లింగప్ప డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో కూలీల దగ్గరికి వెళ్లి పనిచేస్తున్న కూలీల పనిస్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు తాగు నీరు, విశ్రాంతి కోసం నీడ టెంట్లు, పనిముట్లు కరువ య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి పనిచేస్తున్న కూలీలకు డబ్బులు చెల్లించడంలేదని వాపోయారు. కొలతల ప్రకారంగా వేతనాలు చెల్లించడంతో కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ నిధులు సక్రమంగా ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. కూలీలకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకు నేందుకు కూలీలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంజప్ప, రాజు నరేష్, కూలీలు పాల్గొన్నారు.

24న పూలే అంబేద్కర్ జనజాతర



అలంపూర్ : మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఈ నెల 24న అలంపూర్ లో పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సామాజిక, కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. అందులో భాగంగా బుధవారం అలంపూర్ పట్టణంలో కరపత్రాలను విడుదల చేశారు. అలంపూర్ లో జరిగే జన జాతరలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కరపత్రం విడుదల చేసిన వారిలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జీ. రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి బీ. నరసింహ, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డీ. రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జికె ఈదన్న కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, అయ్యప్ప, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు పీ. అలీ అక్బర్, కార్యదర్శి ఎస్ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నారాయణపేట టౌన్ : పేట మండలం బోయిన్ పల్లి గ్రామంలో చెరువులో పడి ఒక కుటుంబంలో ముగ్గురు మరో కుటుంబానికి చెందిన ఒక బాలుడు మంగళవారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని పేట ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించి తక్షణ సహాయం మండల అధ్యక్షులు వేపూరి రాములు ఆధ్వర్యంలో ఒక కుటుంబానికి రూ. 10 వేలు, మరో కుటుంబానికి రూ.5 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మన్నే లక్ష్మీకాంత్, గ్రామ సర్పంచ్ త్రివిక్రమ్ రావు, లక్ష్మీపూర్ సర్పంచ్ రామ్మోహన్, చిన్న జట్రం సర్పంచ్ బాలప్ప, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపసర్పంచ్ నరసప్ప, మాజీ సర్పంచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

నారాయణపేట మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో మంగళవారం సరదాగా ఈత కోసం వెళ్లిన ముగ్గురు చిన్నారులు చెరువులో మునుగుతుండగా వారిని కాపాడబోయిన తల్లి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బాధిత కుటుంబాలను మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిరు మలయ్య, ఎండీ గౌస్, ఎంపీటీసీ బాల్రాజ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలంగా ఎర్రవల్లి చౌరస్తా : ఎంపీపీ

ఇటిక్యాల : మండలంలోని ఎర్రవల్లి గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ చౌరస్తా ప్రధాన కూడలీలో భాణాసంచా కాల్చి సంబురాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ...ఎర్రవల్లి పరిసర ప్రాంత గ్రామాల ప్రజల చిరకాల కోరిక అయిన ఎర్రవల్లిని నూతన మండలంగా ప్రకటించినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ,మండల ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ, చల్లా వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య, ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహంలకు కృతజ్ఞతలు తెలిపారు.ఇటిక్యాల ఉమ్మడి మండలంలో 29 గ్రామ పంచా యతీలు, అనుబంధ గ్రామాలతో అతిపెద్దమండలంగా ఉండేదని పేర్కొ న్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోనే ప్రముఖ వాణిజ్య కేంద్రంగా ఎదిగిన ఎర్రవల్లిని నూతన మండలం చేయాలని ప్రజలు చాలా రోజుల నుంచి కోరుతున్నారన్నారు. ఎర్రవల్లిలో మండల కార్యాలయాలకు అవసరమయ్యే ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రా మాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, ఈదన్న నర్సమ్మ సుధాకర్ రెడ్డి, పద్మ హుస్సేన్ ,మల్లన్న ఎంపీటీసీ లు బొట్టుబీళ్ల వీరన్న, సాధన సమితి మండల నాయకులు రాగన్న సాగర్. పెద్ద లక్ష్మన్న సాగర్,రాములు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ నాగ బలిమి, వేణు గోపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ నాగేష్, కోటిరెడ్డి, సంజీవ నాయుడు, ధర్మ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి : వంగూరు రాములు



ధరూర్ : హమాలీలకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ.. ఏప్రిల్ 29 న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ అల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల మంది వివిధ రంగాల్లో పని చేస్తున్న హమాలీ కార్మికుల వల్ల ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు వివిధ రకాలుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వాలకు కార్మికులకు కనీ స సౌకర్యాలు కల్పించాలన్న జ్ఞానం లేదన్నారు. జీవి తాం తం ప్రభుత్వానికి ప్రజలకు విశేషా సేవలు అందించిన కార్మికుడికి 55 సంవత్సరాలు పైబడిన ప్రతి హమాలీ కి నెలకు రూ. 6000ల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని చట్టాలు చెబుతున్న ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని వాపోయారు. హమాలీలకి కనీస వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వమే 2 జతల యూనిఫామ్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ తీర్మానం ప్రకారం 50 కేజీలకు మించిన బరువులను నిషేధించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐకేపీ వీఓఏల సమ్మెను సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం తక్షణమే వీఓఏలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నర్సింహా, సహాయ కార్యదర్శిలు గంగన్న వెంకట్రముడు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వెంకటస్వామి, వీవీ నర్సింహా ,జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పేర్ నర్సింహా , వెంకటేశ్వర్లు , హమాలీ సంఘం నాయకులు నర్సింహా, బషీర్ , రఘు రామకృష్ణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరంగా గద్వాల అభివృద్ధికి కృషి చేస్తా

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



ధరూర్ : వైద్య పరంగా గద్వాల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ఫ్రెషర్స్ డే పార్టీ ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలయినా ఈ ప్రాంతాన్ని వివిధ పార్టీలు పరిపాలించడం జరిగింది కానీ గద్వాలలో సరైన విద్య వ్యవస్థ లేకుండా పోయిందన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చిట్టచివర లో ప్రతి గ్రామంలో కూడా ప్రతి విద్యార్థి చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు అన్ని వసతులతో ఇంగ్లీషు బోధన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజ్ తో పాటు త్వరలోనే మెడికల్ కాలేజీ కూడా ప్రారంభిస్తామని తెలిపారు. విద్యా సంవత్సరంలో మొదటి బ్యాచ్ గా మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరం అడుగు పెడుతూ నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసుకున్న కార్యక్రమంలో చాలా సంతోషం ఉందన్నారు. గద్వాల నర్సింగ్ కాలేజీ అంటే రాష్ట్రంలోని నెంబర్ వన్ నర్సింగ్ కాలేజీ గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. అంతకుముందు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థినిలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే కృషితో గద్వాల ప్రాంతానికి నర్సింగ్ కాలేజీ కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని వసతులతో నర్సింగ్ కాలేజీ , హాస్టల్ వసతి ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండో సంవత్సరం అడుగుపెట్టిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం 100 మంది విద్యార్థులతో పాటు 2023 -2024 100 మంది నూతన అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్ నాగిరెడ్డి, ధరూర్, గట్టు మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి , సంతోష్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

మండలం కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మీ/ షాదీ ముబారక్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 62 మంది కి ఎమ్మెల్యే అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే కి సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీలు నజూమన్నీసా బేగం , ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , కౌన్సిలర్ నాగిరెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, ధరూర్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మమ్మ ఎంపీటీసీలు, శివలీల , రేణుక, ధరూర్ మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సర్వా రెడ్డి ప్రభాకర్ గౌడ్, బసిరెడ్డి, వేణుగోపాలరావు, శ్రీరాములు, అంజి సాగర్, రామకృష్ణ నాయుడు, ధరూర్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, గట్టు మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, ధరూర్ యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే

ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల కేంద్రంలో మసీదు దగ్గర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రంజాన్ తోఫా కిట్ల ను నిరుపేద మైనార్టీలకు పంపిణీ చేశారు.ముస్లింలు, నేతలు, మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పర్యటనలో భాగంగా ధరూర్ మండల కేంద్రంలోనీ రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. వషరముడు (చికిత్స) నిమిత్తం రూ.60000లు. రామకృష్ణ రూ. 60000లు , ఎండీ సోహెల్ కు రూ.60000ల చెక్కు, అంజనమ్మ నిమిత్తం రూ.48000లు, రామన్నకు రూ. 36000లు, తిరుమలకు రూ. 34000లు, అమీన మ్మకు రూ. 20000లు, మాస్టర్ ఉదయ్ కుమార్ రూ.9500ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపీపీలు నజూమున్నీసా బేగం, ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ శివలీల, ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్ , మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





ఆకస్మికంగా జిల్లా ఆసుపత్రి తనిఖీ



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ కోయా శ్రీహర్ష బుధవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సెడ్ల నిర్మాణ పనుల ఏర్పాట్లను పరిశీలించారు. షెడ్డులో విశ్రాంతి తీసుకునేటట్లు కుర్చీలు , ఫ్యాన్లను ఏర్పాటు చేయా లని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి 14 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు వస్తున్నట్లు తెలిపారు. ఉన్న డాక్టర్లతో పాటు జనరల్ సర్జన్లు, అనస్తీసియా, ఆర్థోపెడిక్, రేడియాలజీ, ఈ ఎన్ టి, పాతలోజి, పీడియాట్రిక్స్ ,స్కిన్ స్పెషలిస్ట్ ,పల్మరి మెడిసిన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు జిల్లా కేంద్రంలో సేవలందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. తనిఖీ సమయంలో కలెక్టర్ తో పాటు డీ ఈ విజయభాస్కర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, ఏఈ మహేష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్‌లో ఉండాలి

జిల్లా కేంద్రానికి సమీపానగల సింగారం సర్కిల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జిల్లాలోని పంచాయతీ సెక్రటరీలకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఉండాలని అన్నారు. ప్రతి పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ లో ఉండాలని సూచించారు. సెక్రటరిలకు గ్రామాలలో చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు.గ్రామపంచాయతీలలో ఇంటి పన్ను క్రమం తప్పకుండా వసూలు చేయాలని సూచించారు. గృహాల నుండి పొడి, తడి చెత్త సేకరణ చేసి వర్మి కంపోస్ట్ తయారుచేయలన్నారు. గ్రామంలో వారనికోసారి పారిశుద్ధ్య కార్య చరణ ప్రణాళిక చేయాలన్నారు. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాయాక్ మిట్టల్, సీఈఓ జ్యోతి, డిపిఓ మురళి, ఎల్డిఎం విజయకుమార్, ఎంపీడీవోలు, ఎంపీఓలు మరియు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోనీ టీటీడీ కళ్యాణ మంటపం ఎదుట రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీస్ కేశవ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వైస్ చైర్మన్ బాబర్, నాగిరెడ్డి కౌన్సిలర్, రెడ్డిసేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు వెంకటరాజ రెడ్డి, రంగా రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిసేవా సమితి సీనియర్ నాయకులు బిజ్వారం సత్యా రెడ్డి, చంద్రహస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి జెడ్పీటీసీ, భాస్కర్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి కాంట్రాక్టర్, రమేష్ రెడ్డి కోవెలదిన్నె, రాధాకృష్ణ రెడ్డి , సూర్యప్రకాష్ రెడ్డి, మారుతి శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, వై తిరుమలరెడ్డి యువ సేవా సమితి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సాంబుపల్ రెడ్డి, వీరేష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఉమేష్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సోమశేఖర రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రెడ్డి సేవా సమితి టౌన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి రమేష్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్ గ్రామంలోని అంబాత్రయ క్షేత్రం త్రిశక్తి పీఠంలో ఆదిత్య పరా శ్రీ గురువును కలిసి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ గౌడ సంఘం కేశం నాగరాజ్ గౌడ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఇరువురులకు సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్ ,ఊట్కూర్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి ,అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ,ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షుడు రహ్మతుల్లా ,అమర చింత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు ,శ్రీనివాస్‌రెడ్డి, ఖయ్యుం , నారాయణ గౌడ్ , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి : రాష్ట్ర అధ్యక్షులు

ఊట్కూర్ : మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మక్తల్ నియోజకవర్గ నాయకులు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని పులిమామిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్ , పులిమామిడి మాజీ ఎంపీటీసీ నరేష్ ,మాజీ పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ ,ఇస్మాయిల్ ,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ ,బూత్ ఎన్రోలర్ కుర్మయ్య ,అమర చింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ ,ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షుడు రహ్మతుల్లా ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడుశ్యామ్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

ఊట్కూర్ : రంజాన్ సందర్భంగా మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో బుధవారం ముస్లింలకు రంజాన్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని గ్రామ బీ ఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ ఎం షకీల్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ఈ ర్షత్ బైక్ మెకానిక్ అల్తాఫ్ చాంద్ పాషా హాజీ మల్లన్ బాబా పాటు తదితరులు పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకం కావాలి : జిల్లా కన్వీనర్ రంజిత్‌కుమార్



గట్టు : బహుజనులంతా ఏకం కావాలని నడిగడ్డహక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలూరు గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పజా సమస్యలపై పోరాటాలు చేసి రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. గ్రామ అధ్యక్షుడిగా పూల జమ్మన్న, ఉపాధ్యక్షులుగా వెంకటన్న,నరసింహ కార్యదర్శిగా వడ్ల గోపాల్ సహాయ కార్యదర్శులుగా కంచెతల నరసింహ మునెప్ప, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా వీరేష్, సభ్యులుగా వీరన్న, లక్ష్మన్న, దేవన్న, రమేష్ , తెలుగు రాముడు, వీరేష్, బుడ్డన్న, జమ్మన్న, రఘుపతి, వీరన్న నరసింహులు, వీరన్న తదితరులను ఎన్నుకున్నారు.

అనుమతి పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్ : ట్రాఫిక్ ఎస్ఐ



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ పరిధిలో గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ , ట్రాఫిక్ సిబ్బంది తో కలిసి జిల్లా ఎస్పీ కే.సృజన , గద్వాల డీఎస్పీ ఎన్.సీహెచ్. రంగస్వామి ఆదేశాల మేరకు బుధవారం వాహ నాలు తనిఖీ నిర్వహించి అనంతరం వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడప రాదని ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు లేకుండా రోడ్లపైకి వస్తే వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని చెప్పారు. ప్రమాదాలు అరికట్టేందుకు ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనదారులకు ఈ చలానా విధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది సుధాకర్, శివకుమార్, కృష్ణ నాయుడు, రామకృష్ణ, బలరాం పాల్గొన్నారు